

15 రోజులే గడువు

వేసవి పనులు చెయ్యడానికి మే నాలుగో వారం వచ్చేయడంతో మరో 15 రోజులు మాత్రమే గడువు మిగిలింది. నిధులు మంజూరైతే ఏప్రిల్ నుంచి మే, జూన్ నెలల్లో కాలువల ఆధునికీకరణ జరిగేది. ఆ ప్రకారం మార్చిలోనే టెండర్ ప్రక్రియ పూర్తవ్వాలి. ఇప్పుడు అయితే టెండర్లు పిలవాలి, కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పాలి. ఆ తర్వాతే పనులు మొదలు పెట్టాలి. ఇప్పుడు నిధులు కేటాయించినా టెండర్లు ఖరారు చేయడానికి వారం రోజులకుపైనే పడుతుంది. ప్రభుత్వం కనీసం ఆ దిశగా ఆలోచన చెయ్యడం లేదు. దీన్ని బట్టి చూస్తే పశ్చిమ డెల్టాను పూర్తిగా వదిలేసినట్లు అర్థమవుతోంది.

అటకెక్కిన ఆధునికీకరణ

వ్యవసాయ పనులకు నిధులు కేటాయించిన ప్రభుత్వం ఆధునికీకరణ పనులు అటకెక్కించింది. ఒక దశలో పెడింగ్‌లోవున్న పనులకు ప్రతిపాదనలు పంపించాలని దిశా నిర్దేశం చేసింది. అందుకు అప్పట్లో రూ.750 కోట్లపైగా ఆధునికీకరణకు ప్రతిపాదనలు చేశారు. ప్రభుత్వం దాన్ని పక్కన పెట్టింది. దీంతో ఉప్పుటేరు రెగ్యులేటర్‌లు, పశ్చిమ డెల్టా కొల్లేరు పరిరక్షణ, ఉప్పుటేరుపై మూడు రెగ్యులేటర్లు నిర్మించాలని హడావుడి చేసింది. సీఎం జగన్ కూడా శంకుస్థాపన చేశారు. అయినా పనులు జరగలేదు. కనీసం ప్రభుత్వం అనుమతులు కూడా పనులకు ఇవ్వలేదు. ఐదు వేల కోట్ల నీటిపారుదలశాఖపై ప్రభుత్వం శీతకన్ను వేసింది. వరి సాగులో రైతులను అష్టకష్టాలు పడేలా చేసింది.

నీటిపారుదలపై శీతకన్ను

కాల్వల నిర్వహణకు నిధులు ఇవ్వని జగన్ సర్కార్



గునుపూడి సౌత్ డ్రెయిన్‌లో పేరుకుపోయిన గుర్రపు డెక్క

- ఈ ఏడాది జనవరిలోనే ఆధునికీకరణ ప్రతిపాదనలు
- ఐదు నెలలు గడిచినా నిధులు లేవు
- వేసవిలో పంట, మురుగు కాలువల పనులకు గండి

భీమవరం రూరల్, మే 22 : నీటిపారుదల శాఖపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. పశ్చిమ డెల్టా రైతులకు సాగులో కన్నీరు పెట్టిస్తోంది. కనీసం తూడు, గుర్రపు డెక్క తొలగించడానికి ఆపసోపాలు పడుతున్నారు. కాంట్రాక్టర్ల కాళ్ల వేళ్ల పట్టుకుని పనులు చేయిస్తున్నారు. తీరా పనులు పూర్తయ్యాక ప్రభుత్వం నిధులు మంజూరు చెయ్యకుండా మొండిచేయి చూపుతోంది. గడిచిన వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో తూర్పు, పశ్చిమ డెల్టాకు కేవలం రూ.12 కోట్లు మాత్రమే విడుదల చేసింది. ఈ లెక్క ప్రకారం పశ్చిమ డెల్టాకు ఏటా రూ.20 కోట్ల వరకు నిధులు అవసరం. టీడీపీ ప్రభుత్వం హయాంలో ఏటా రూ.20 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు పనులు చేసిన దాఖలాలు ఉన్నాయి. కాలువలు, డ్రెయిన్‌లలోని పూడికతీత, గుర్రపు డెక్క, లాకులు స్లూయిస్ మరమ్మతులు వంటి పనులు చేపట్టాల్సి వస్తోంది. ప్రభుత్వం వీటిపై ఎప్పుడు కనీసం దృష్టి పెట్టలేదు.

జనవరిలో ప్రతిపాదనలు చేశారు..

వేసవిలో కాలువలు, డ్రెయిన్ పనుల కోసం ఎన్నికల కోడ్ ముందుగానే జనవరిలో ప్రతిపాదనలు పంపారు. తూర్పు, పశ్చిమ డెల్టాకు దాదాపు రూ.40 కోట్లు పనులకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐదు నెలలు గడిచిపోయాయి ఇప్పటికి ప్రభుత్వం నుంచి నిధులపై చలనం లేదు. ఒక్క పైసా మంజూరు చేయలేదు. అధికారులు ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికల తర్వాతైనా నిధులు కేటాయిస్తుందని జిల్లా అధికారులు భావించారు. కాని, ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. ఒక పశ్చిమ డెల్టాలోనే మురుగు డ్రెయిన్‌ల ప్రక్షాలన చేయాలంటూ గుర్రపుడెక్క, చెత్త పనులకు 66 పనులు నిమిత్తం రూ.12 కోట్లు, 66 పూడికతీత పనులకు రూ.8 కోట్లు మొత్తం 20 కోట్లు వెచ్చించి ఈ వేసవిలో పనులు చేపట్టాలి. అవి ప్రతిపాదనలతోనే సరిపెట్టుకున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం మరోసారి రైతులకు మొండిచేయి చూపింది. కాలువలు, డ్రెయిన్‌లలో మరమ్మతుల కోసం నిధులు కేటాయించలేదు. వర్షం కురిస్తే డ్రెయిన్‌లలో నీరుసరిగా ప్రవహించక పంట పొలాలు ముంపునకు గురవుతాయి. వర్షాలు లేకపోతే కాలువ నుంచి నీటి ప్రవాహం సరిగా లేక శివారు ప్రాంతాలకు అందదు. ఈ పరిస్థితుల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ, గడిచిన ఐదేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పనులకు నిధులు కేటాయించడం లేదు.

మురుగునీరు బయటకు రాకపోవడంతో సాగుకు పనికి రాక బీడువారిన పంట చేలు



వర్షాలు పడితే మునకే

జిల్లాలో వర్షాలు పడితే పంట పొలాలు మునక తప్పదు. కాలువలు మట్టితో, గుర్రపు డెక్కలతో డ్రెయిన్‌లు పూడికపోవడం వలన నీటి ప్రవాహం జరగక వర్షపు నీటితో పంట పొలాలు మునిగిపోతున్నాయి. గత ఏడాది సార్వాలో తుఫాన్ దెబ్బకు ఏకంగా సగం సాగు 50 వేల హెక్టార్‌కు పైగా నీటి ముంపునకు గురై పెట్టుబడిలోనే భారీ నష్టాలు రైతులు చవిచూశారు. గడిచిన ఐదేళ్లలో సార్వా సాగులో రైతులు ఇదే పరిస్థితులను ఎదుర్కొంటు వచ్చింది. లోతట్టు ప్రాంతాలలోని పంట పొలాలు అయితే ఎక్కువ ముంపునకు గురవ్వడం వలన సాగు చేయడం మానివేశారు. గడిచిన సార్వా పంటలో 50 వేల ఎకరాలు సాగు జరగలేదు. ఈ దాళ్వాలో మండలానికి వందల ఎకరాలు సాగు లేక బీడు చేలుగా కనిపించింది. దీంతో రైతులు పంట భూమి వున్నా సాగు చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఆదాయాన్ని కోల్పోయారు. ఇదంతా కాలువలు ఆధునికీకరణ లేకేనని రైతులు చెబుతున్నారు.

ఇసుక మేట

పూడుకుపోయిన నందమూరు అక్విడెక్టు

- తొలగించేందుకు నిధుల్లేవంటున్న అధికారులు
- రైతులు తీసుకుంటే అనుమతిస్తామని వెల్లడి
- ప్రభుత్వం చేయాల్సిన పని.. డబ్బుల్లేక తప్పించుకునే ధోరణి
- వర్షాలు రాకతో అన్నదాతలకు ముంపు భయం



అక్విడెక్టు వద్ద నీటి ప్రవాహానికి అడ్డుగా మారిన ఇసుక దిబ్బలు

తాడేపల్లిగూడెం రూరల్, మే 22: తాడేపల్లిగూడెం, నిడదవోలు, నల్లజర్ల ప్రాంత రైతులకు దుఃఖదాయినిగా పేరొందిన ఎర్ర కాలువపై నందమూరు అక్విడెక్టు భయపెడుతోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలతో గట్లు పటిష్టం చేసింది. కాని జగన్ సర్కార్ మాత్రం వరదల వల్ల కొట్టుకుపోయిన గండ్లను కూడా పూడ్చలేదు. ఇందుకు కనీసం నిధులు ఇవ్వలేక అధికారులే చేతులెత్తేస్తున్నారు. దీంతో ఎర్ర కాలువ కింద ఉన్న నందమూరు, మారంపల్లి, జగన్నాధపురం, మాధవరం, అప్పారావుపేట, శెట్టిపేట, తాళ్ళపాలెం, కంసాలిపాలెం తదితర గ్రామాల రైతులు వచ్చే వర్షాకాలం తలచుకుని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. అసలే నడివేసవిలో తుఫాన్లు వస్తుంటే ఇక వర్షాకాలంలో పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారు.

నందమూరు అక్విడెక్టు గతంలో పాతది 12 వేల క్యూసెక్కుల నీరు కిందకు వెళ్లే విధంగా అవకాశం ఉండేది. దీంతో ఏ చిన్నపాటి వరద వచ్చినా భారీస్థాయిలో నష్టం కలిగేది. దీంతో పాత అక్విడెక్టు వెనకాల 20 వేల క్యూసెక్కుల సామర్థ్యం వున్న అక్విడెక్టు నిర్మించినా పాత అక్విడెక్టు తొలగించక పోవడంతో ఏటా వేలాది ఎకరాల పంట నష్టపోవడం తోపాటు, వరద నీరు గ్రామాల్లో చేరి ఆస్తి నష్టం వాటిల్లేది. ఈ వరదలకు చాలా మంది పిల్లలు, పెద్దలు ప్రాణాలు కోల్పోయారు. 2016లో పాత అక్విడెక్టును టీడీపీ ప్రభుత్వం తొలగించి గట్లను పటిష్టం చేసింది. ప్రస్తుతం వున్న 20 వేల క్యూసెక్కుల అక్విడెక్టు కింద ఐదు ఖానాలు ఉండగా ప్రస్తుతం మూడు ఖానాలు ఇసుక దిబ్బలతో మూసుకుపోయాయి. దీంతో ఎగువ నుంచి వరద నీరు ఏ మాత్రం వచ్చినా గ్రామాలు కొట్టుకుపోయే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఇసుక దిబ్బలు తొలగించాలని రైతులు వేడుకుంటున్నారు.

మా దగ్గర నిధులు లేవు

ఇసుక దిబ్బలు తొలగించేందుకు తమ వద్ద నిధులు లేవని, అవకాశం ఉంటే రైతులనే తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు సలహా ఇస్తున్నారు. అంత పెద్ద ఇసుక గుట్టలను ఎలా తొలగించగలమని రైతులు అక్విడెక్టు వద్ద నిరసన తెలుపున్నారు. దీనిపై శెట్టిపేట ఇరిగేషన్ ఈఈ దక్షిణామూర్తిని వివరణ కోరగా తమ వద్ద నిధులు లేవని, ఆ ఇసుక గుట్టలు తొలగించాలని నందమూరు రైతులు తమకు చెబితే మీరే తీసుకోండి పర్మిషన్ ఇస్తామన్నామని స్పష్టం చేశారు.

రైతులెలా చేసుకుంటారు



వర్షాకాలం వస్తుంటే అధికారులు ఎక్కడ సమస్య ఉందో గుర్తించాలి. కాని, తాము సమస్య చెప్పినా నిధులు లేవని అధికారులే చెప్పడం దారుణం. రైతులంతా కలిసి పని చేయాలంటే తలోమాట అంటారు. పని ముందుకు జరగదు.

- దేవులపల్లి సుబ్బారావు, నందమూరు

ముంపు నుంచి కాపాడండి



చిన్నపాటి వరద వచ్చినా ఎర్రకాలువ గండ్ల వల్ల చేలల్లోకి వరద నీరు చేరుతుంది. కానీ అక్విడెక్టు మొత్తం మూసుకుపోవడంతో ఏ చిన్నపాటి తుఫాన్ వచ్చినా వరద నీరు మా గ్రామాన్ని ముంచేస్తుంది. అధికారులు ముందస్తుగా మేల్కొని కాపాడాలి.

- బోయిడి రామారావు, నందమూరు

■ కృష్ణబాబుకు కన్నీటి వీడ్కోలు

కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే పెండ్యాల వెంకట కృష్ణారావుకు బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య తుది వీడ్కోలు పలికారు. అనారోగ్యకారణాలతో మంగళవారం హైదరాబాద్‌లో మృతి చెందిన ఆయన భౌతికకాయానికి బుధవారం దొమ్మేరులో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. 7లో..




నివాళులర్పిస్తున్న కుమార్తె అర్చన, అల్లుడు రాజీవ్‌కృష్ణ, సోదరుడు అచ్చిబాబు తదితరులు



కల్యాణ వైభోగమే..

సర్వజగద్రక్షకుడైన ద్వారకా తిరుమల చిన వెంకన్న సర్వాభరణ భూషితుడై నుదుటున కల్యాణ తిలకం.. బుగ్గన చుక్కలతో సిగ్గులొలుకుతున్న అలివేలు మంగ, ఆండాళ్ దేవేరులను బుధవారం రాత్రి పరిణయమాడారు. ఈ కల్యాణ ఘడియలో స్వామి వారి దివ్య మంగళ స్వరూపాన్ని వీక్షించి భక్తజనులు తరించారు. 7లో..



గోదావరికి హారతి

వైశాఖ పౌర్ణమి సందర్భంగా వశిష్ఠ గోదావరికి బుధవారం రాత్రి పంచ హారతులు ఇచ్చారు. సిద్ధాంతం హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలగా భద్రుడు స్వామి బ్రహ్మత్వంలో వంగూరి రామకృష్ణ శేషకుమారి దంపతులు ప్రత్యేక పూజలుచేశారు. వేద పండితుల సమక్షంలో ఏకముఖ, ద్విముఖ, చతుర్థ, పంచమ, కుంభ, నక్షత్ర, పూర్ణ కుంభ, సర్ప, హారతులు కన్నుల పండువగా జరిగాయి.

- పెనుగొండ

వర్షం వస్తే ముంపే

పట్టణాల్లో డ్రెయిన్లు అస్తవ్యస్తం

- పూడికతీత లేక వర్షం, మురుగు నీరంతా రోడ్లపైనే ప్రవాహం
- మరో వైపు పారిశుధ్యం అధ్వానం
- నిధుల మంజూరుకు ఎన్నికల కోడ్ అడ్డంకి అంటున్న అధికారులు
- నరకం చూస్తున్న పట్టణ ప్రాంత ప్రజలు





పాలకొల్లులో నీట మునిగిన రోడ్లు.. పేరుకున్న చెత్త

పాలకొల్లు, మే 22 : జిల్లాలోని పట్టణాలు మురుగుతో కంపు కొడుతున్నాయి. ఏటికేడాది డ్రెయినేజీ వ్యవస్థ తీసికట్టుగా తయారుకావడంతో తేలికపాటి వర్షాలతో పట్టణాల్లో డ్రెయినేజీలు పొంగి, రహదారులు మురుగు కాలువల్లా మారుతున్నాయి. జిల్లా కేంద్రమైన భీమవరంతో పాటు పాలకొల్లు, నరసాపురం, తాడేపల్లిగూడెం, తణుకు పట్టణాల్లోనూ అదే కనిపిస్తుంది. ఏటా వేసవిలో డ్రెయిన్‌ల పూడికకు ముందస్తుగానే టెండర్లు పిలిచి ఖరారు చేసి మే నెల మాసాంతానికి పనులు దాదాపు పూర్తి చేసేవారు. ఈ ఏడాది ఎన్నికల కోడ్ అడ్డ రావడంతో టెండర్లు పిలవలేదని అధికారులు చెబుతున్నారు. అయితే అత్యవసర పనులకు కలెక్టర్ అనుమతితో పనులు చేయవచ్చు. కేవలం ఎన్నికల విధుల ఒత్తిడితోనే పనులు నిలుపుదల చేశారంటే పట్టణాలపై అధికారులకు ఎంత వరకు ప్రేమ ఉందో అర్థమవుతుంది. పాలకొల్లు సహా జిల్లాలోని అన్ని మండలాల్లో పది నుంచి పదిహేను శాతం కచ్చా డ్రెయిన్‌లు ఉన్నాయి. కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న డ్రెయిన్‌లలో రెండేళ్ళుగా బురద పేరుకుపోయి డ్రెయిన్‌లు పూడిపోయాయి. నాలుగు రోజుల క్రితం పాలకొల్లు బస్టాండ్ ప్రాంతంతో సహా పలు పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. పాలకొల్లులో టెండర్లు పిలుస్తామని అధికారులు చెబుతున్నారు. టెండర్లు పిలిచి ఖరారు చేసి పనులు ప్రారంభించాలంటే పది రోజులు సమయం పడుతుంది. ఈలోగా బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడి, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ పరిస్థితిలో డ్రెయిన్లలో సిల్టు తీయడం, సాధ్యమయ్యే పనేనా అని సంబంధిత అధికారులు సందిగ్దం వ్యక్తం చేస్తున్నారు.

పాలకొల్లులో సుమారు 80 కిలోమీటర్లు మేర డ్రెయిన్లు విస్తరించి వున్నాయి. ఇందులో కిలోమీటర్లు పైబడి మేజర్ డ్రెయిన్‌లు ఉన్నాయి. పాలకొల్లులో మురుగు తరలించే తమ్మయ్య పట్టి డ్రెయిన్ అధ్వాన్నంగా మారింది. డ్రెయిన్ ఇరువైపులా ఆక్రమణలకు గురికావడంతో సిల్టు తీయడం సాధ్యం కావడం లేదు. గత రెండు దశాబ్దాలుగా తమ్మయ్యపట్టి డ్రెయిన్ మెరుగు పరుస్తామని పట్టణానికి వచ్చినపుడు పలువురు సీఎంలు హామీ ఇచ్చారు. తేలికపాటి వర్షాలకు డ్రెయన్‌లు నిండి రహదారులపైకి మురుగు నీరు రావడంతో పారిశుధ్యం అధ్వాన్నంగా మారుతుంది. ఇప్పటికే పట్టణాల్లో పందులు, పశువుల బెడద పెర్గ్గా మరోవైపు దోమలు విజృంభిస్తున్నాయి. సాధారణంగా వేసవి కాలం వేడిని తట్టుకునే పరిస్థితి ఉండక దోమలు కొంత మేర తగ్గుతాయి. అయితే ఇపుడు డ్రెయిన్‌లలో మురుగుతో నిండి దోమలకు ఆవాసాలుగా మారాయి. దోమలు లార్వా దశలోనే అరికట్టే గంబూషియా చేపలు సైతం డ్రెయిన్‌లలో వదలడం లేదు. దీంతో దోమల ఉధృతి మరింతగా పెరిగిపోతోంది. మొత్తంగా ఈ ఏడాది పట్టణాల్లో డ్రెయిన్లలో సిల్టు తీయకుంటే వర్షాలు కురిస్తే పారిశుధ్యం మరింత అధ్వాన్నంగా తయారయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పాలకొల్లులో తొలిగా ఐదు లక్షలతో టెండర్లు పిలుస్తున్నామని కమిషనర్ తెలిపారు. జిల్లాల్లో అన్ని పట్టణాల్లో డ్రెయిన్‌లలో సిల్టు తీయడానికి సుమారు రూ.150 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఆ స్థాయిలో ఖర్చు చేసి కనీసం జూన్ మాసాంతానికి సిల్టు తొలగింపు పూర్తి అయితే వచ్చే వర్షాలలో పట్టణాలు ముంపు బారి నుంచి బయట పడతాయని పరిశీలకులు అంటున్నారు.

జిల్లాలో కార్డన్ సెర్చ్

భీమవరం క్రైం, మే 22 : శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల అణిచివేత, దొంగతనాల నివారణ, అసాంఘికశక్తుల ఏరివేతే లక్ష్యంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ వి.అజిత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 'ప్రతీ రోజు వేకువజామున గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించి, అనధికారికంగా సరైన వాహన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను గుర్తిస్తున్నాం. మద్యం, మందు గుండు సామగ్రి వంటి అక్రమ నిల్వలపై సోదాలు చేసి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్నాం. పెట్రోలు లూజు విక్రయాలపై బంకుల యజమానులకు నోటీసులిచ్చా'మన్నారు.

రద్దీ వేళల్లో రైళ్ల రద్దు



పలు రైళ్లు అలస్యంగా..

ప్రయాణికులకు అవస్థలు

నరసాపురం, మే 22: వేసవి సెలవులంటే ప్రయా ణాలు, స్కూళ్లు, కాలేజీలకు సెలవులు కావ డంతో చాలామంది సొంత ఊళ్లు, తీర్థయాత్రలకు వెళుతుంటారు. ఈ కారణంగా ఏప్రిల్, మే నెలల్లో బస్సులు, రైళ్లు రద్దీగా ఉంటాయి.ఈ సీజన్‌లో రైల్వే కొన్ని ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతుంటుంది. అయితే ఈసారి కొన్ని ప్రాంతాలకు వెళ్లే రైళ్లను రద్దు చేయడంతో ప్రయాణికులు నరకం చూస్తున్నారు. దీనికితోడు ఈ రద్దీ సమయాల్లోనే కొన్ని రూట్లలో రైల్వే నిర్వహణ పనులు చేపట్టింది. ఈ కారణంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే రైళ్లు మూడు నుంచి నాలుగు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి. రైల్వే తీసుకున్న ఈ నిర్ణయాల వల్ల ప్రయాణికులు నరకయాతన ఆనుభవిస్తున్నారు. ప్రధానంగా జిల్లా నుంచి నడిచే రైళ్లలో గుంటూరు, విజయవాడ , రాజమండ్రి, నిడదవోలు వెళ్లే రైళ్లు ఫుల్‌గా ఉంటాయి. చాలామంది బస్సుల కన్నా డెమో రైళ్ళలో గమ్యస్థానాలకు వెళ్లుతుంటారు. అయితే ఈనెల 15 నుంచి నరసాపురం- గుంటూరు పాస్ట్, నరసాపురం విజయ వాడ, నరసాపురం- నిడదవోలు, రాత్రి నరసాపురం నుంచి వెళ్లే రాజమండ్రి వెళ్లే రైళ్లను రద్దు చేసింది. దీంతో ఉదయం పూట డెల్టా నుంచి విజయవాడ వెళ్లాలంటే 11 గంటలకు నాగర్ సోల్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే దిక్కయింది. ఇక నిడదవోలు వైపు వెళ్లే రైళ్లు లేక పోవడంతో నరసాపురం నుంచి భీమవరం, తణుకు, నిడదవోలు వెళ్లే ప్రయాణికులు బస్సులపై ఆధారపడాల్సి వచ్చింది. విజయవాడ, నిడదవోలు డివిజన్లలో రైల్వే నిర్వహణ పనులు చేపడుతున్నందున చాలా రైళ్లను ఈ రూట్లలో ఈనెల 26 వరకు, మరికొన్నింటిని నెలాఖరు వరకు రద్దుచేసింది. ప్రధానంగా ఉదయం విజయవాడ- గుంటూరు వెళ్లేందుకు జిల్లా వాసులు ఎక్కువగా గుంటూరు పాస్ట్ ప్యాసింజర్‌పైనే ఆధారపడుతుంటారు. ఇటు వ్యాపారులు, ఉద్యోగస్తులు, ఆస్పత్రులకు, విజయవాడ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఈ ఎక్స్‌ప్రెస్‌ను ఆశ్రయిస్తారు. తిరుగు ప్రయా ణంలో కూడా ఈ రైలు ఎంతో అనుకూలంగా ఉంటుంది.ఇవేమీ పరిగణలోకి తీసుకోకుండా ఉదయం వేళల్లో జిల్లా నుంచి విజయవాడ వైపు వెళ్లే రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రద్దీ సమయాల్లో రైళ్లను రద్దు చేయడం వల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందుల్ని నరసాపురం, పాలకొల్లు, భీమవరం, ఉండి, ఆకివీడు ప్రాంతాల నుంచి పలు సంఘాలు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కనీసం ఉదయం 6 గంటలకు నరసాపురం నుంచి నడిచే పాస్ట్ ప్యాసింజర్‌ను నడపాలని కోరారు. అయినా రైల్వే స్పందించలేదు. నిర్వహణ పనుల పేరుతో వినతుల్ని పక్కన పెట్టింది.

నరకం చూపిస్తున్న నాగర్ సోల్

నరసాపురం-షిర్డీల మధ్య నడిచే నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు నరకం చూపిస్తున్నది. ఈ రైలులో ప్రయాణించాలంటే 30 గంటలు పడుతోంది. వారం రోజుల నుంచి ఈ రైలు ఆలస్యంగా నడుస్తోంది. ఉదయం 8.30కి రావాల్సిన ఈ రైలు మధ్యాహ్నం 1 లేదా 3 గంటలకు వస్తోంది. మహారాష్ట్రలోని పలు డివి జన్లలో మరమ్మతు పనులు చేపడుతున్నందున ఎక్కడ బడితే అక్కడ గంటల తరబడి నిలిపేస్తున్నారు. దీంతో ఈ రైలు సికింద్రాబాద్‌కు రాత్రి 11 గంటలకు రావాల్సి ఉండగా ఉదయం 4, 5 గంటలకు చేరుతోంది. అక్కడ నుంచి నరసాపు రానికి మధ్యాహ్నానికి చేరుకుంటోంది. రద్దీ సమయాల్లో రైల్వే ప్రత్యేక రైళ్లను నడ పాల్సిందిపోయి నిర్వహణ పనులు చేపట్టడంపై ప్రయాణికులు దుమ్మెత్తిపోస్తున్నారు.



స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించి ఆదేశాలు ఇస్తున్న ఐజీ అశోక్‌కుమార్

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన ఐజీ

ఏలూరు క్రైం, మే 22 : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యేవరకూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులను నిర్వర్తించాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశించారు. ఏలూరు సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏలూరు జిల్లాలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల ఎన్నికల ఈవీఎం బాక్స్‌లను, ప్యాడ్‌లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. బుధవారం ఐజీ అశోక్‌కుమార్ స్ట్రాంగ్ రూమ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో 144 సీఆర్‌పీసీ సెక్షన్, పోలీస్ యాక్టు 30 అమలులో ఉన్నందున సీఆర్‌ఆర్ కాలేజీ చుట్టు పక్కల ప్రాంతాలకు ఏ ఒక్కరిని రానివ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మూడంచెల భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములలో భద్రపర్చడం జరిగిందని పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో 24 గంటలు బందోబస్తు నిర్వహిస్తున్నారన్నారు. సీసీ కెమెరాలపై నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. ప్రతి స్ట్రాంగ్‌రూమ్, వాటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీ చేపడుతూ అప్రమత్తం చేయాలని ఐజీ ఆదేశాలు జారీ చేశారు. ఐజీతో పాటు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి పలువురు అధికారులు ఉన్నారు.

ఏపీ నిట్‌లో పీహెచ్‌డీ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

తాడేపల్లిగూడెం అర్బన్, మే 22 : ఏపీ నిట్‌లో 2024-25 కు సంబంధించి పీహెచ్‌డీ (ఫుల్‌టైం, ఆఫ్‌టైం ఇంటర్ ఇన్సిప్లినరి కోర్సులకు) అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని డీన్ అకడమిక్ డాక్టర్ టీ.కురుమయ్య బుధ వారం తెలిపారు. ఫుల్‌టైం అభ్యర్థులు మాస్టర్ డిగ్రీతో పాటే గేట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించాలన్నారు. పార్ట్ టైం అభ్యర్థులు మాస్టర్ డిగ్రీతో పాటు ఏదైనా అకడమిక్ ఇనిస్టిట్యూట్‌లో గాని, పరిశ్రమలో గాని రెండు సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండాలన్నారు. అర్హులైన వారు ఈనెల 31 వ తేదీ లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులను రాత పరీక్ష, ముఖాముఖి ద్వారా ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు www.nitandhra.ac.in సంప్రదించాలని నిట్ అడ్మిషన్ల అధికారి డాక్టర్ తపస్ తెలిపారు.

కల్యాణ వైభోగమే

కన్నుల పండువగా ద్వారకాతిరుమల చినవెంకన్న కల్యాణం

ద్వారకాతిరుమల, మే 22: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు.. సర్వ జగద్రక్షకుడు అయిన ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి కల్యాణం బుధవారం కన్నుల పండవగా జరిగింది. శ్రీవారు సర్వాభరణ భూషితుడై నుదుటున కల్యాణ తిలకం. బుగ్గన చుక్కలతో సిగ్గులొలుకుతున్న అలివేలు మంగ, ఆండాళ్ దేవేరులను పరిణయమాడారు. ఈ కమనీయ కల్యాణ వేడుకల్లో స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షించిన భక్తజనులు తరించారు. భక్తులు గోవిందా..గోవిందా అంటూ భక్తి పారవశ్యంలో ముని గారు. రాత్రి తొళక్క వాహనంపై శ్రీవారు, అమ్మవార్ల కల్యాణమూర్తులను ఉంచి ఆలంకరించి ఆలయ అనివేటి మండపంలో ఏర్పాటు చేసిన వేదిక దగ్గరకు తీసుకువచ్చారు. వేదికను పచ్చి పూలతో శోభాయమానంగా అలంక రించారు. వేదికపై ఉంచిన బంగారు సింహాసనంపై కల్యాణమూర్తులను ఉంచి అలంకరించి అర్చకులు కల్యాణతంతు ప్రారంభించారు. పాంచాహ్నిక దీక్షతో వైఖానస ఆగమాన్ని అనుసరించి జరిగిన ఈ కల్యాణ తంతులో భాగంగా ఆలయ అర్చకులు ముందుగా శాంతి హోమాన్ని జరిపి సర్వదేవ తారాధన, సంకల్పం, కంకణపూజలు నిర్వహించారు. సుముహూర్త సమ యంలో జీలకర్ర, బెల్లం ధరింపచేసి భక్తుల గోవిం దనామ స్మరణల నడుమ మాంగల్యధారణ, తలంబ్రాలు వైభవోపేతంగా జరిపించారు. ఆలయ చైర్మన్ ఎస్‌వీ సుధాకరరావు దేవస్థానం తరఫున పట్టు వస్త్రాలను అందజేశారు. అర్చకులు మధుపర్కాలను సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకువచ్చిన పట్టువస్త్రాలు ఆలయ అధికారులకు అందిం చారు.ఈవో వేండ్ర త్రినాథరావు,ఈఈ భాస్కర్ పర్యవేక్షించారు.

సింహవాహనంపై ఊరేగిన శ్రీవారు

సింహవాహనంపై ఉభయ దేవేరులతో కొలువైన ఆ దేవదేవుడు బుధవారం ఉదయం క్షేత్ర తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా ఆలయ ప్రాంగణములో మూర్తులను సింహవాహనంపై ఉంచి అర్చకులు పూలతో అలంకరించారు. నీరాజనాలు సమర్పించారు. అట్టహాసంగా తిరువీధులకు తరలివెళ్లిన స్వామి, అమ్మవార్లను భక్తులు కొలిచారు. దుష్టజన సంహారానికి, భక్తజన సంరక్షణకు సంకేతంగా స్వామి సింహవాహనంపై ఊరేగారు.



వాహనంపై కల్యాణ వేదిక వద్దకు వస్తున్న స్వామివారు

జగన్మోహినిగా...శ్రీవారు.

అపురూప లావణ్యాలను ఒలికిస్తూ మోహినీ అలంకారంలో శ్రీవారు బుధవారం భక్తజనులకు దర్శనమిచ్చారు. క్షీరసాగర మదనంలో ఉద్భవించిన అమృతాన్ని దేవ, దానవులకు పంచేందకు శ్రీమహావిష్ణువు స్త్రీ రూపంలోకి మారారు. ఈ రూపంలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించి తరించారు.



స్వామి, అమ్మవార్ల కల్యాణమూర్తులకు హారతులిస్తున్న అర్చకులు



స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు తీసుకువస్తున్న చైర్మన్, ట్రస్టీ, ఈవోలు



జగన్మోహిని అలంకరణలో శ్రీవారు

కృష్ణబాబుకు కన్నీటి వీడ్కోలు

స్వగ్రామం దొమ్మేరులో అంత్యక్రియలు

రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన మిత్రులు, మంత్రులు, రాజకీయ నేతలు

ఆయన లేనిలోటు తీరనిదంటూ ప్రముఖుల నివాళులు



కొవ్వూరు మండలం దొమ్మేరులో కృష్ణబాబు అంతిమయాత్ర

కొవ్వూరు, మే 22: బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబుకు ప్రజానీకం తుది వీడ్కోలు పలికింది. మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ పారిశ్రామికవేత్త, దొమ్మేరు జమిందారు పెండ్యాల వెంకట కృష్ణారావు మంగళవారం హైదరాబాద్‌లో అనారోగ్య కారణాలతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. కృష్ణబాబు భౌతికకాయాన్ని మంగళవారం రాత్రి పది గంటలకు కొవ్వూరు మండలం దొమ్మేరు స్వగ్రామా నికి తీసుకువచ్చారు. అప్పటి నుంచి బుధవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు అభిమానులు, కార్యకర్తల సందర్శనార్థం ఉంచారు. తమ స్నేహితుడిని కడసారి చూసుకునేందుకు అటు తెలంగాణ, ఇటు ఆంధ్రా ప్రాంతాల నుంచి నాయకులు పోటెత్తారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా అభిమా నులు, కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో కొవ్వూరు నియోజకవర్గం దొమ్మేరు గ్రామం జనంతో నిండిపోయింది. కృష్ణబాబు భౌతికకాయాన్ని చూసి చాలామంది కన్నీటిపర్యంతమయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన కృష్ణబాబు స్నేహితులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కృష్ణ బాబు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణబాబు సోదరులు నరేంద్రనాథ్ చౌదరి, అచ్చిబాబులను పరామర్శించారు. మధ్యాహ్నం మూడు గంటలకు అంతిమయాత్ర ప్రారంభమైంది. దొమ్మేరు గ్రామంలోని రాష్ట్ర రహదారి పక్కన ఉన్న వారి పొలాల్లో కృష్ణబాబు కుమా రుడు రవిబాబు దహన సంస్కారాలు నిర్వహించారు. కృష్ణబాబు మృతి వార్త తెలిసిన వెంటనే విచ్చేసిన పలువురు ప్రముఖులు, పార్టీలకతీతంగా దొమ్మేరు విచ్చేసి కృష్ణబాబు సోదరులు ది ఆంధ్రసుగర్స్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనే జింగ్ డైరెక్టర్ పెండ్యాల నరేంద్రనాథ్‌చౌదరి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు)లతోపాటు కృష్ణబాబు కుటుంబ సభ్యులను కలిసి సంతాపం వ్యక్తంచేశారు. కృష్ణబాబు చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించి వారిలో తెలంగాణ వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, వడ్డే శోభనాదీశ్వరరావు, పితాని సత్యనారా యణ, ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరిమిల్లి రాధాకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, గంటా మురళి, జొన్నకూటి బాబాజీరావు, ఎమ్మెల్యేలు జి.శ్రీనివాసనాయుడు, జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, జన సేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, నన్నపనేని రాజకుమారి, బోళ్ల రాజీవ్, అర్బన్‌బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠ మని రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మాజీ జడ్పీ చైర్మన్లు ముళ్లపూడి బాపిరాజు, ఇమ్మణి రాజేశ్వరి, నాయకులు ఆళ్ల హరిబాబు, కోడూరి శివరామకృష్ణ, సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్, మద్దిపట్ల సురేష్, కేవీకే రంగారావు,కుందుల సత్యనారాయణ, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, అల్లూరి విక్రమాదిత్య, కొవ్వూరు పట్టణ, మండల టీడీపీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, వట్టికూటి వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, మద్దిపాటి నాగేశ్వరరావు, దేవీ సీఫుడ్స్ డైరెక్టర్ పొట్రు బ్రహ్మా నందం, శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, కొవ్వూరు, తణుకు, సగ్గొండలలోని ఆంధ్రసుగర్స్ గ్రూపు సంస్థల ఉద్యోగులు, సిబ్బంది, జిల్లా నలుమూలల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన, వైసీపీ, కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు అధికసంఖ్యలో దొమ్మేరు చేరుకుని కృష్ణబాబుకు నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో కృష్ణబాబు సోదరులు ది ఆంధ్రసుగర్స్ లిమి టెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల నరేంద్రనాథ్‌చౌదరి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు), కృష్ణబాబు ఇద్దరు కుమారులు వెంకట్రాయుడు, రవిబాబు (ఎండీ విభాస్ పోలిమర్స్), కుమార్తె అర్చన అల్లుడు ఎస్.రాజీవ్‌కృష్ణ, నవభారత్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ బోళ్ల రాజీవ్, కృష్ణబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కృష్ణబాబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అభివృద్ధి కోసమే తపించేవారు : మంత్రి తుమ్మల

కొవ్వూరు, మే 22: కృష్ణబాబుతో తనకు అవినాభావ సంబంధం ఉండే దని, ఎప్పుడూ నియోజకవర్గ అభివృద్ధికోసమే పరితపించేవారని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కృష్ణబాబు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ కృష్ణబాబు మరణం నియోజకవర్గానికి తీరనిలోటన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఆయన శాసనసభ్యునిగా కొనసాగిన కాలంలో చేపట్టార న్నారు. హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవలో ఉండి మచ్చలేని నాయకుడిగా కృష్ణబాబు నిలిచారన్నారు. కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకుంటారన్నారు. ప్రజల హృదయాల్లో ఆయన చిరస్మరణీయుడిగా ఉంటారన్నారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి శాసనసభ్యుడు ఆనం రామనారా యణరెడ్డి మాట్లాడుతూ కృష్ణబాబు స్నేహానికి ప్రాణం ఇచ్చేవారని, నాలుగు దశాబ్దాలుగా ఇద్దరం ఎంతో సన్నిహితంగా మెలిగామని, ఆయన లేనిలోటు తీరనిదని పేర్కొన్నారు.



భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన శ్రీనివాసనాయుడు, తలారి వెంకట్రావు, గూడూరి శ్రీనివాస్, తానేటి వనిత, ఆనం రామనారాయణరెడ్డి, పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధాకృష్ణ, కృష్ణబాబు సోదరుడు, ఆంధ్రాసుగర్స్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్రనాథ్ చౌదరి



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఇమ్మణి రాజేశ్వరి, కందుల దుర్గేష్

క్రైం కార్నర్


బైక్‌పై నుంచి పడి మోటార్ సైక్లిస్ట్ మృతి



మృతిచెందిన భాస్కర్

ఏలూరు క్రైం,మే 22 :మోటారు సైకిలిస్టుకు ఒక వృద్ధుడు రోడ్డు దాటుతూ ఒక్కసారిగా అడ్డు రావడంతో మోటారు సైకిల్ అదుపుకాక వృద్ధుడిని ఢీకొని పడిపోయాడు. తీవ్ర గాయాలకు గురైన ఇద్దరిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మోటారు సైకిలిస్టు మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. ఉయ్యూరుకు చెందిన భాస్కర్‌కు (40) పని మీద ఏలూరు వచ్చి తిరిగి మోటారు సైకిల్‌పై విజయవాడ వైపు జాతీయ రహదారిపై వెళ్తుండగా బుధవారం సాయంత్రం పెదపాడు మండలం కలపర్రు గ్రామం వద్ద ఆ గ్రామానికి చెందిన యజ్జవరపు సత్యనారాయణ (80) హనుమాన్ జంక్షన్ వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్నాడు. అదే సమయంలో భాస్కర్ మోటారు సైకిల్ అతివేగంగా వచ్చి అతనిని ఢీకొట్టడంతో ఇద్దరూ పడి పోయారు. తీవ్ర గాయాలవడంతో ఇద్దరినీ ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వైద్యులు పరీక్షించి అప్పటికే భాస్కర్ మృతి చెందాడని నిర్ధారించారు.సత్యనారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా కేసు నమోదు చేసి ఔట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



భీమవరం క్రైం, మే 22 : భీమవరం రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో భీమవరం జంక్షన్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-1పై ఊరు, పేరు తెలియని సుమారు 50 సంవత్సరాల వయసు గల వ్యక్తి సిమెంట్ బెంచ్‌పై పడుకొని మరణించినట్లు భీమవరం రైల్వే ఎస్‌ఐ రమణ బుధవారం తెలిపారు. తెలుగు రంగు కట్ బనియన్ ధరించి ఉన్నాడన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఫోన్ నంబర్ 70939 39777 కు తెలియజేయాలన్నారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

పెదవేగి, మే 22 : దీర్ఘకాలంగా వస్తున్న కడుపునొప్పిని తట్టుకోలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడినట్టు పెదవేగి ఎస్‌ఐ బి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. పెదవేగి మండలం ముండూరు శివారు బొడ్డువారిగూడేనికి చెందిన బడుగు ధనలక్ష్మి(40) చాలాకాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. బుధవారం నొప్పి తట్టుకోలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృత దేహాన్ని శవపరీక్షకు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్‌ఐ తెలిపారు. ధనలక్ష్మి మృతిపై గ్రామస్థులు అనుమానాలు లేవనెత్తుతున్నారు. మృతురాలి కుమారుడు సాయి ఇచ్చిన ఫిర్యాదుతో అనుమానాస్పద మృతి కింద కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వివరించారు.

మద్యం తాగొద్దన్నందుకు భర్త ఆత్మహత్య

భీమడోలు, మే 22 :భీమడోలు మండలం ఎంఎంపురం గ్రామానికి చెందిన గేశ్వరరావు మనస్తాపంతో (52) ఆత్మహత్య చేసుకున్నకట్టు భీమడోలు పోలీసులు తెలిపారు. మద్యానికి బానిసై అనారోగ్య సమస్యలతో బాధప డు తున్నాడని దీనిపై భార్య మద్యం తాగవద్దని మందలించడంతో మన స్తాపానికి గురై గుళికలు తిని అస్వస్తతకు గురైన నాగేశ్వరరావును ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ సుధాకర్ తెలిపారు. భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అయి భీమవరంలో నెమిలి



స్వాధీనం చేసుకున్న అటవీ సిబ్బంది

ఆకివీడు, మే 22: ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు గానీ అదుపు తప్పి వచ్చిన నెమిలిని ఆకివీడు మండలం అయి-భీమవరం దిలాస్ ప్రాంతంలో కుక్కలు తరుము తుండడంతో పిల్లలు చూసి స్థానికులకు తెలిపారు. సమీపంలో ఉన్న స్థానికుడు కోడల్లి ప్రసాద్ ఆ నెమిలిని పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. ఎస్‌ఐ బత్తిన నాగబాబు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. భీమవరం సెక్షన్ అటవీశాఖ అధికారి వచ్చి నెమిలిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం అడవిలో వదలి పెడతామన్నారు.

కూల్‌డ్రింక్స్ తయారీ కేంద్రంపై విజిలెన్స్ దాడులు

భీమవరం క్రైం, మే 22 : భీమవరం పట్టణంలో అనుమతులు లేకుండా సాఫ్ట్ డ్రింక్స్ తయారు చేస్తున్న గొడౌన్‌పై విజిలెన్స్ అధికారులు దాడి చేశారు. పట్టణంలో గోతం సుధీర్‌బాబు సాంబశివ సాఫ్ట్ డ్రింక్స్ తయారీ కేంద్రంలో అనుమతులు లేకుండా లెమన్ సాఫ్ట్ డ్రింక్స్‌ను పెద్ద మొత్తంలో తయారు చేసి వాటిని సీసాలలో భారీ ఎత్తున నిల్వ చేసి వాహనాల్లో చుట్టు పక్కల పట్టణాలు, గ్రామాలకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించినట్లు విజిలెన్స్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ విల్సన్‌లు చెప్పారు. బుధవారం వచ్చిన సమాచారం ప్రకారం రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి కరణం కుమార్ ఆదేశాల ప్రకారం తనిఖీలు నిర్వహించినట్లు డీఎస్పీ తెలిపారు. వాడుతున్న ఎసెన్సు, ఇతర సామాగ్రిని తనిఖీ చేయగా కూల్ డ్రింక్స్ తయారు చేయడానికి ఏవిధమైన అనుమతులు లేనట్లు గుర్తించి వాటికి సంబంధించిన నమూనాలు సేకరించి ఫుడ్ పరీక్షా కేంద్రానికి పంపించామ న్నారు. తూనికలు, కొలతలకు సం బంధించిన అనుమతులు కూడా లేనట్లు గుర్తించి సంబంధిత సెక్ష న్‌ల ప్రకారం కేసు నమోదు చేశా మన్నారు. తనిఖీలలో ఫుడ్ సేఫ్టీ అధికారి సుందరరామిరెడ్డి, తూని కలు కొలతలు అధికారి రాంబాబు పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ విల్సన్



ఫుడ్ వేస్ట్ వాహనాలు సీజ్

నిడమర్రు మే 22 : తోకలపల్లిలో గల చేపల చెరువుల పెంపకందారులకు నిబంధనలకు వ్యతిరేకంగా సరఫరా చేస్తున్న రెండు ఫుడ్ వేస్ట్ వాహనాలను మంగళవారం అర్ధరాత్రి దాడులు చేసి అదుపులోకి తీసుకొన్నట్లు నిడమర్రు ఎస్.ఐ ఆర్.శ్రీను తెలిపారు. దాడులలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, రెండు వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి మావుళ్లమ్మ జాతర

పాలకొల్లు అర్బన్, మే 22 : స్థానిక 30వ వార్డులో ఉన్న గ్రామ దేవత శ్రీమావుళ్లమ్మవారి జాతర 23వ తేదీ బుధవారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. 25న ఆలయం వద్ద గరగల నృత్యాలు, కాళీ మాత నృత్య ప్రదర్శన, కోబ్రా డ్యాన్స్, డీజే, ఆర్కెస్ట్రా, వంటి పలు సాంస్కృతిక కార్యక్రమలతో జాతర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ఆలయ జాతర కమిటీ సభ్యులు తెలిపారు.

తిరుమంజనోత్సవం

పాలకొల్లులో వైష్ణవ దేవాలయం శ్రీఅష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు రెండో రోజు బుధవారం స్వామివారిని, అండాళ్లమ్మవారిని శేష వాహనంపై ఉంచి తిరువీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరి వెంకట శ్రీనివాసాచార్యులు, అర్చకులుకె పవన్ కుమార్ ఆచార్యులు, పలువురు పండితులు, ఈఓ బీవీ శంకర్, పాలక వర్గ సభ్యులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవార్ల జాతర

ఉండి, మే 22 : మహదేవపట్నంలో వేంచేసియున్న శ్రీగంగాదేవి, మహంకాళమ్మ, వెంకమ్మవార్ల 3వ వార్షిక జాతర మహోత్సవం బుధవారం వైభవంగా ప్రారంభమైంది. దేవస్థానం కమిటీ ఛైర్మన్ పెన్మెత్స రమేష్‌రాజు, వైస్ ఛైర్మన్ గొట్టుముక్కల శ్రీనివాసరాజు దంపతులు అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ నెల 26 వరకు ఉత్సవాలు జరగనుండగా, ముగింపు రోజున భారీ అన్న సమారాధన నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

అమ్మవారికి మామిడిపండ్లతో అలంకరణ



భీమవరం టౌన్, మే 22 : పౌర్ణమి సందర్భంగా మెంటేవారి తోటలోని శ్రీ విజయ కనకదుర్గ శ్రీ చక్ర సహిత బాలా త్రిపుర సుందరి అమ్మవారికి 108 మామిడిపండ్లతో అలంకరణ చేశారు. ఉదయం ఆలయ అర్చకుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో నంద్యాల రవివర్మ దంపతులు, నైనాలశెట్టి సుబ్రహ్మణ్యం ప్రసాద్ దంపతులు, జవ్వాది లోవరాజు దంపతులు, కాశీ విశ్వనాధ్ దంపతుల చే అమ్మవారికి శ్రీచక్ర నవార్చన, లలిత హోమము, పూర్ణాహుతి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి 108 మామిడి పండ్లతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

యాగాలతోనే ధర్మ పరిరక్షణ

భీమవరంటౌన్, మే 22 : యాగాలతోనే సనాతన ధర్మ పరిరక్షణ కలుగుతుందని అతిరాత్ర మహాయాగ యజ్ఞకర్త జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న అతిరాత్ర మహా యాగంలో భాగంగా ఏడో రోజు బుధవారం గరుడ అవహం, పుణ్య, మహాలక్ష్మి, కుబేర, అష్టలక్ష్మీ హోమాలను నిర్వహించారు. యాగశాల శివనామస్మరణతో మారుమ్మోగింది. అనంతరం యాగశాల చుట్టూ 18 ప్రదక్షిణాలు లోక శాంతి, ధరిత్రి సస్యసమలంగా ఉండాలని శోభ యాత్ర నిర్వహించారు. కంతేటి వెంకటరాజు, నడింపల్లి బంగార్రాజు, చెరుకువాడ రంగసాయి, నరహరిశెట్టి కృష్ణ, మాజీ ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి, మావుళ్లమ్మవారి దేవస్థానం ఛైర్మన్ మానేపల్లి నాగన్నబాబు దంపతులు, కర్ణాటక ఋత్వికులు సాకేత్ శర్మ, కేశవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిప్పళ్ల ప్రసాద్ సంగీత కచేరి, డాక్టర్ కడిమెళ్ళ వర ప్రసాద్ అష్టవదాని ప్రవచనం నిర్వహించారు.

25 నుంచి ఉచిత వాలీబాల్ శిక్షణ

భీమవరం అర్బన్, మే 22: డీఎన్ఆర్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 25 నుంచి జూన్ 20వ తేదీ వరకు ఉచిత వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వాల్ బాల్ అసోషియేషన్ కార్యదర్శి జీవీ పవన్ కుమార్ రాజు తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ఎంపిక 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సదుపాయాలు కల్పిస్తామన్నారు. డీఎన్ఆర్ కళాశాల యాజమాన్యం, వసుధ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. మరిన్ని వివరాలకు నెంబరు 98669 22122లో సంప్రదించాలన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

గణపవరం, మే 22 : సమాజంలోని ప్రతీ ఒక్కరు తమ జీవితంలో మొక్కలు నాటడం భాగం కావాలని వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు అల్లూరి గంగరాజు అన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. గంగరాజు మాట్లాడుతూ మొక్కలు నాటడం జీవితంలో భాగం కావాలన్నారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. జీవ వైవిధ్యం ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతపై మానవాళికి అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్య సమితి ప్రతీ సంవత్సరం మే 22న అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం ప్రకటించిందని తెలిపారు. జీవరాశులను, పశుసంపదను కాపాడు కోవాలన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై కేంద్ర బృందం ఆరా

తాడేపల్లిగూడెం రూరల్, మే 22: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ఎంత వరకు అమలవుతోందీ అనే అంశంపై కేంద్ర బృందం బుధవారం పెదతాడేపల్లిలో పర్యటించింది. అభిషేక్ గుప్తా ఆధ్వర్యంలో గ్రామంలో ఇళ్ల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోతుల అన్నవరం ఇళ్ల నిర్మాణాలను అధికారులకు వివరించి కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం నిధులు విడుదల చేయాలని కోరారు. కేంద్ర అధికారులు ఫాతిమా, అభిషేక్ దీక్షిత్, అపరాజిత్ రావత్, కృష్ణ, చంచల్ కుమార్‌లతో హౌసింగ్ డీఈ ప్రసాద్, ఈవోపీఆర్డీ వెంకటేష్, కార్యదర్శి రవిచంద్ పాల్గొన్నారు

ఓట్ల లెక్కింపు సజావుగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

భీమవరం టౌన్, మే 22 : పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపును సజావుగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓటర్ల ఈటీపీబీఎస్ (ఎలక్ట్రానికల్ ట్రాన్స్‌మిట్టెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టం) ఓట్ల లెక్కింపుపై ఆయన సంబంధిత నియోజకవర్గాల ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు నియోజకవర్గాలకు సంబంధించి 51 మంది ఏఆర్వోలను ఓట్ల లెక్కింపు విధులకు కేటాయించడం జరిగిందని, తొమిద్మి మంది ఏఆర్వోలు పార్లమెంట్ నియోజకవర్గానికి, 42 మంది ఏఆర్వోలు ఏడు అసెంబ్లీ నియోజవర్గాల విధుల్లో పాల్గొంటారన్నారు. ప్రతి టేబుల్‌కు నలుగురు సిబ్బందిని నియమించామని, వారిలో ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్స్ ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా, గ్రామ సచివాలయాల అధికారి, జిల్లా ఎన్నికల శిక్షణ అధికారి కేసీహెచ్ అప్పారావు, ఏపీ టూరిజం జేడీ, ఆచంట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి.స్వామినాయుడు, నరసాపురం ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి ఎం.అచ్యుత అంబరీష్, భీమవరం ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాసులు రాజు, తణుకు మున్సిపల్ కమిషనర్, రిటర్నింగ్ అధికారి బి.వెంకట రమణ, తాడేపల్లిగూడెం ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య, కేఆర్‌సీ డిప్యూటీ కలెక్టరు, పాలకొల్లు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి బి.శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాదుర్, జిల్లా కలెక్టరేటు పరిపాలనా అధికారి పి.పాపారావు, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహసీల్దారు ఎం.సన్యాసి రావు, ఏఆర్వోలుగా నియమితులైన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

కొత్తోటలో కార్డన్ సెర్చ్

మొగల్తూరు, మే 22 : కొత్తోటలో బుధవరం వేకువ జాము నుంచి పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అజిత ఆదేశాల మేరకు నరసాపురం సీఐ కె.గోవింద రాజు ఆధ్వర్యంలో మొగల్తూరు, నరసాపురం రూరల్ పోలీసులు గ్రామంలో విస్తృత తనిఖీలు చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించి గ్రామస్తులతో సమావేశమై ఎటువంటి అల్లర్లు ఘర్షణలు చోటుచేసుకోకుండా సహకరించాలని కోరారు. గ్రామంలో అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తున్నా మద్యం, మందుగుండు సామగ్రి నిల్వలు ఉన్నా తమకు సమాచారమందించి సహకరించాలని కోరినట్టు మొగల్తూరు ఎస్ఐ వెంకట రమణ తెలిపారు. గ్రామంలోని వాహనాలను తనిఖీ చేశారు. ఓట్లు లెక్కింపు రోజున ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

పింఛన్ కోసం వృద్ధులను ఇబ్బంది పెట్టొద్దు

పాలకొల్లు టౌన్, మే, 22 : తనకి ఇప్పటికీ పింఛన్ సొమ్ములు అంద లేదని మావుళ్లమ్మపేటకు చెందిన వృద్ధుడు కోరాడ అప్పారావు బుధవారం ఎమ్మెల్యే నిమ్మలను కలిసి ఆవేదన వ్యక్తం చేశాడు. పింఛన్ సొమ్ము కోసం బ్యాంకు, సచివాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవటం లేదన్నాడు. స్పందించిన ఎమ్మెల్యే రామానాయుడు ఆ వృద్ధుడితో కలిసి తన కారులో సచివాలయానికి వెళ్లారు. ఐసీఐసీ బ్యాంకు ఖాతాలో పడిందని సచివాలయ ఉద్యోగి చెప్పడంతో అక్కడ నుంచి బ్యాంకుకు వెళ్లి మేనేజర్‌తో మాట్లాడారు. వాడకం లేని బ్యాంకు ఖాతాలో వేయడం వలన కేవైసీ చేయాలని తెలపడంతో ఎమ్మెల్యే వృద్ధుడికి కేవైసీ జరిగేలా సంబంధిత పత్రాలను పూర్తి చేయించారు. రెండు రోజుల్లో సొమ్ము చేతికందుతుందని బ్యాంక్ అధికారి తెలిపారు. దీంతో ఆ వృద్ధుడు ఆనందం వ్యక్తం చేశాడు.



పింఛన్ల చెల్లింపుపై బ్యాంకు మేనేజరుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామానాయుడు

ఏపీఈఏపీ సెట్ ప్రశాంతం

భీమవరం ఎడ్యుకేషన్, మే 22 : ఏపీఈఏపీ సెట్ ఇంజనీరింగ్ పరీక్షకి ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో బుధవారం 300 మంది విద్యార్థులకు 289 మంది హాజరయ్యారు. విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్షా కేంద్రంలో 200 మందికి 196 మంది, డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 300 మందికి 296 మంది విద్యార్థులకు పరీక్ష రాశారు.

బూత్‌ల వారీగా పోలింగ్ ఇలా..

పాలకొల్లు మండలం

బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
1	అరట్లకట్ట	1,111	943	84.87
2	అరట్లకట్ట	1,215	943	77.61
3	కొమ్ముచిక్కాల	1,091	937	85.88
4	కొమ్ముచిక్కాల	1,184	993	83.86
5	కొమ్ముచిక్కాల	898	784	87.30
6	వేడంగి	1,167	999	85.60
7	వేడంగి	1,231	1,013	82.29
8	వేడంగిపాలెం	1,139	1,019	89.46
9	వేడంగిపాలెం	701	592	84.09
10	జిన్నూరు	1,317	1,088	82.61
11	జిన్నూరు	873	765	87.62
12	జిన్నూరు	1,102	890	80.76
13	జిన్నూరు	680	588	86.47
14	జిన్నూరు	1,156	991	85.72
15	జిన్నూరుపాలెం	778	702	90.23
16	మట్టపర్రు	1,141	958	83.96
17	మట్టపర్రు	1,036	831	80.21
18	మట్టపర్రు	953	805	84.47
19	పెనుమదం	1,206	971	80.51
20	పెనుమదం	1,129	942	83.43
21	పెనుమదం	1,300	1,086	83.53
22	పెనుమదం	1,285	973	75.71
23	పెనుమదం	841	712	84.66
24	పెనుమదం	645	503	77.98
25	పెనుమదం	646	537	83.12
26	రావిపాడు	1,076	906	84.20
27	వద్దిపర్రు	1,073	931	86.76
28	వద్దిపర్రు	810	702	86.66
29	గుంపర్రు	896	783	87.38
30	గుంపర్రు	1,033	869	84.12
31	గుంపర్రు	1,054	860	81.59
32	గుంపర్రు	653	584	89.43
33	దొడ్డిపట్ల	619	538	86.91
34	కంచుస్తంభంపాలెం	683	591	86.83
35	బూరుగుపలి	920	786	85.43
36	బూరుగుపలి	872	729	83.60
37	దొడ్డిపట్ల	1146	942	82.19
38	దొడ్డిపట్ల	1003	816	81.35
39	దొడ్డిపట్ల	971	859	88.46
40	దొడ్డిపట్ల	953	776	81.42
41	దొడ్డిపట్ల	895	786	87.82
42	దొడ్డిపట్ల	972	846	87.03
43	దొడ్డిపట్ల	1215	1,096	90.20
44	దొడ్డిపట్ల	980	897	91.53
45	దొడ్డిపట్ల	910	743	81.64
46	ఇలపకుర్రు	1055	856	81.13
47	ఇలపకుర్ర	787	652	82.84
48	ఇలపకుర్రు	985	841	85.38
49	ఇలపకుర్రు	778	704	90.48
50	ఇలపకుర్రు	1,442	1,251	86.75
51	మట్లపాలెం	827	709	85.73
52	లక్ష్మీపాలెం	820	711	86.70
53	గంగడపాలెం	880	752	85.45
54	శిరగాలపల్లి	1,004	893	88.94
55	శిరగాలపల్లి	819	718	87.66
56	పెనుమర్రు	1,455	1,229	84.46
57	నేరుడుమిల్లి	1,043	863	82.74
58	మేడపాడు	1,004	842	83.86
59	మేడపాడు	1,228	1,011	82.32
60	మేడపాడు	745	661	88.72
61	అడవిపాలెం	1,106	959	86.70
62	కొంతేరు	717	636	88.70
63	కొంతేరు	693	621	89.61
64	కొంతేరు	1,373	1,119	81.50
65	కొంతేరు	1,176	1,009	85.79
66	కొంతేరు	1,015	912	89.85
67	లయన్స్ నగర్	1,236	999	89.85
68	యాళ్లవానిగరువ	1,323	956	72.26
69	యాళ్లవానిగరువు	764	588	76.96
70	సబ్బేవారిపేట	1,036	812	78.37
71	నాగరాజుపేట	1,329	991	74.56
72	పాలకొల్లు టౌన్	902	573	63.52
73	పాలకొల్లు టౌన్	1,140	819	71.84
74	పాలకొల్లు టౌన్	831	621	74.72
75	పాలకొల్లు టౌన్	1,453	1,125	77.42
76	పాలకొల్లు టౌన్	1,074	855	79.60
77	పాలకొల్లు టౌన్	1,465	1,063	72.55
78	పాలకొల్లు టౌన్	1,221	898	73.54
79	పాలకొల్లు టౌన్	1,371	1,091	79.57
80	పాలకొల్లు టౌన్	1,248	946	75.80
81	పాలకొల్లు టౌన్	1,382	1050	75.97
82	పాలకొల్లు టౌన్	1,323	977	73.84
83	పాలకొల్లు టౌన్	882	746	84.58
84	పాలకొల్లు టౌన్	785	635	80.89
85	పాలకొల్లు టౌన్	1,033	858	83.05
86	పాలకొల్లు టౌన్	1,154	960	83.18
87	పాలకొల్లు టౌన్	1,134	933	82.27
88	పాలకొల్లు టౌన్	1,214	1,013	83.44
89	పాలకొల్లు టౌన్	1,242	937	75.44
90	పాలకొల్లు టౌన్	1,322	1,035	78.29
91	పాలకొల్లు టౌన్	1,103	794	71.98
92	పాలకొల్లు టౌన్	890	683	76.74
93	పాలకొల్లు టౌన్	679	526	77.46
94	పాలకొల్లు టౌన్	1,188	1,014	85.35
95	పాలకొల్లు టౌన్	863	729	84.47
96	పాలకొల్లు టౌన్	692	579	83.67
97	పాలకొల్లు టౌన్	713	595	83.45
98	పాలకొల్లు టౌన్	1218	969	79.55
99	పాలకొల్లు టౌన్	1211	908	74.97
100	పాలకొల్లు టౌన్	1292	1061	82.12
101	పాలకొల్లు టౌన్	767	635	82.79
102	పాలకొల్లు టౌన్	1,053	832	79.01
103	పాలకొల్లు టౌన్	928	735	79.20
104	పాలకొల్లు టౌన్	952	755	79.30
105	పాలకొల్లు టౌన్	1,393	1109	79.61
106	పాలకొల్లు టౌన్	1,167	985	84.40
107	పాలకొల్లు టౌన్	998	755	75.65
108	పాలకొల్లు టౌన్	1,138	894	78.55
109	పాలకొల్లు టౌన్	1,041	742	71.27
110	పాలకొల్లు టౌన్	903	661	73.20
111	పాలకొల్లు టౌన్	860	643	74.76
112	పాలకొల్లు టౌన్	619	431	69.62
113	పాలకొల్లు టౌన్	672	540	80.35
114	పాలకొల్లు టౌన్	1,379	1160	84.11
115	పాలకొల్లు టౌన్	1,020	741	72.64
116	పాలకొల్లు టౌన్	964	699	72.51
117	పాలకొల్లు టౌన్	1,162	821	70.65
118	పాలకొల్లు టౌన్	1,206	891	73.88
119	పాలకొల్లు టౌన్	1,241	936	75.42
120	పాలకొల్లు టౌన్	1,135	835	73.56
121	ఉల్లంపర్ర	1,169	1015	86.82
122	ఉల్లంపర్ర	924	780	84.41
123	ఉల్లంపర్రు	1170	887	75.81
124	ఉల్లంపర్రు	934	833	89.18
125	కాపవరం	1066	867	81.33
126	కాపవరం	1159	940	81.10
127	వాలమర్రు	1088	912	83.82
128	చింతపర్రు	1156	995	86.07
129	చింతపర్రు	878	729	83.02
130	చింతపర్రు	977	854	87.41
131	పూలపల్లి	1040	840	80.76
132	పూలపల్లి	1080	846	78.33
133	పూలపల్లి	1075	835	77.67
134	పూలపలి	1320	1041	78.86
135	పూలపల్లి	939	791	84.23
136	పూలపల్లి	877	742	84.60
137	పూలపల్లి	844	721	85.42
138	లంకలకోడేరు	1036	827	79.82
139	లంకలకోడేరు	1115	991	88.87
140	లంకలకోడేరు	903	682	75.52
141	లంకలకోడేరు	799	596	74.59
142	వెదుళ్ళపాలెం	866	743	85.79
143	వెంకటాపురం	1007	789	78.35
144	పాలమూరు	788	684	86.36
145	గవరపేట	792	683	86.23
146	గవరపేట	750	671	89.46
147	దగ్గులూరు	1130	987	86.05
148	దగ్గులూరు	1147	987	86.05
149	దగ్గులూరు	1095	940	86.66
150	బల్లిపాడు	1099	904	82.25
151	ఎస్‌చిక్కాల	1023	868	84.94
152	ఎస్‌చిక్కాల	868	731	84.21
153	ఎస్‌చిక్కాల	926	776	83.80
154	తిల్లపూడి	915	841	91.91
155	తిల్లపూడి	649	598	92.14
156	తిల్లపూడిపాలెం	1003	874	87.13
157	వెలివెల	1083	886	81.80
158	వెలివెల	819	701	85.59
159	ఆగర్తిపాలెం	1,200	1,05	87.58
160	ఆగర్తిపాలెం	814	666	81.81
161	ఆగర్రు	787	678	86.14
162	ఆగర్రు	793	618	77.93
163	చందపర్రు	638	529	82.91
164	గోరింటాడ	833	693	83.19
165	గోరింటాడ	1306	1113	85.22
166	పెంకుళ్ళపాడు	1171	1023	87.36
167	కొత్తపేట	1156	933	80.70
168	కొత్తపేట	990	843	85.15
169	దిగమర్రు	1168	930	79.62
170	పిఎంపల్లి	1146	1020	89.00
171	వర్ధనం	1485	1265	85.18
172	కాజతూర్పు	1277	1100	86.13
173	కాజ (ప)	1424	1210	84.79
174	ఉటాడ	720	612	85
175	యలమంచిలి	591	456	77.15
176	యలమంచిలి	1218	955	78.40
177	యలమంచిలి	998	863	86.47
178	యలమంచిలి	944	846	89.61
179	యలమంచిలి	1068	917	85.86
180	యలమంచిలి	1181	1026	86.87
181	వైలంక	1058	925	87.42
182	చించినాడ	1050	879	83.71
183	చించినాడ	1171	929	79.33
184	చించినాడ	1002	825	82.33
185	కలగంపూడి	1052	968	92.01
186	వైవిలంక	1236	1080	87.37
187	వైవిలంక	1159	992	85.59
188	వైవిలంక	1060	902	85.09
189	వైవిలంక	1039	971	93.46
190	వైవిలంక	997	900	90.27

వైభవంగా వెంకన్న రథోత్సవం

భీమవరం టౌన్, మే 22 : జువ్వపాలెం రోడ్డులోని పద్మావతి వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై కల్యాణమూర్తులైన పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామిని ఆశీస్సులు చేసిన జువ్వపాలెం రోడ్డు మీదుగా రథోత్సవం నిర్వహించారు. ఆలయ ఈవో ఆర్.గంగాశ్రీదేవి, ఛైర్మన్ మంతెన రామ్‌కుమార్‌రాజు పాల్గొన్నారు.

పోరాట యోధుడు సత్యనారాయణ

నరసాపురం టౌన్, మే 22: కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటాలు చేసిన ఆర్.సత్యనారాయణను స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఎం నాయకులు ఎం.త్రిమూర్తులు అన్నారు. మీరా గ్రంథాలయంలో రాష్ట్ర ఉద్యమ నిర్మాణ ఉమ్మడి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, తెలంగాణ పోరాట యోధుడు సత్యనారాయణ వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పని చేసి చట్ట సభల్లో కార్మికుల సమస్యలపై గళం విప్పారన్నారు. రాము, పి.నారాయణరావు, వెంకటలక్ష్మి, ఝాన్సీ, రాణి, శ్రీదేవి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం రూరల్ : కార్మికుల జీవితాల్లో వెలుగు నింపేందుకు ఉద్యమాలు నడిపిన కామ్రేడ్ పర్సా సత్యనారాయణ అమరజీవి అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద కామ్రేడ్ పర్సా సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సిరపరపు రంగారావు పర్సా సత్యనారాయణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నాయకులు జవ్వాది శ్రీను, కరెడ్ల రామకృష్ణ, సత్తి కోదండ రామిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జీవ వైవిధ్య దినోత్సవం

ఇరగవరం, మే 22 : ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించారు. సంఘ గౌరవాధ్యక్షులు కరుణాకర చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.చాముండేశ్వరీ దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్లాస్టిక్ నిషేధంపై పోరాడాలని విద్యార్థులకు సూచించారు. నాదెళ్ళ కృపానందం, అక్కిన కాశీవిశ్వనాథం, మారెళ్ల వెంకట సూర్యనారాయణ, వడ్లమాని పార్వతి పాల్గొన్నారు.

క్రీడాకారులకు శిక్షణ

పెంటపాడు, మే 22 : పెంటపాడు డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని ఆదికవి నన్నయ వర్సిటీ బాల్ బాడ్మింటన్ టీంలోని 10 మంది క్రీడాకారులకు కళాశాల పీడీ అజ్జిబాబు శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. శిక్షణ అనంతరం క్రీడాకారులంతా ఈ నెల 31 నుంచి చెన్నై జీపీఆర్ వర్సిటీలో జరిగే ఆలిండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు. వైస్ ప్రిన్సిపల్ టీఎస్ఎన్ ప్రసాద్, స్పోర్ట్స్ ఇన్‌చార్జి జే.విజయ బాబు, సీనియర్ అసిస్టెంట్ నాగు పాల్గొన్నారు.

రైలులో భార్యాభర్తలపై యువకుడి దాడి



సత్యబర్మాన్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

కాకినాడ క్రైం, మే 22: గంజాయి మత్తులో ఉన్న ఓ యువకుడు రైలులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలపై బీరు బాటిల్‌తో దాడికి పాల్పడిన సంఘటన బుధవారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి కాకినాడ జీఆర్‌పీ ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన మన్యం రవి కుమార్, భవాని దంపతులు మంగళవారం కాకినాడ వచ్చారు. రవికుమార్ అనారోగ్యం పాలవడంతో కాకినాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని బుధవారం ఉదయం తాడేపల్లిగూడెం తిరుగు పయనమయ్యారు. ఈ క్రమంలో ఆ దంపతులు కాకినాడ నుంచి ముంబై వెళ్తున్న ఎల్‌టీటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును కాకినాడ పోర్టు రైల్వేస్టేషన్‌లో ఎక్కారు. రైలు బయల్దేరి కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్‌కు చేరుకోగానే అస్సాంకు చెందిన సత్యబర్మాన్ అనే యువకుడు ఒక్కసారిగా ఆ బోగిలోకి చొరబడి తన చేతులో ఉన్న బీరు సీసాతో రవికుమార్, భవాని దంపతులపై దాడికి పాల్పడ్డాడు. అది గమనించిన బోగిలోని సహ ప్రయాణికులు నిందితుడిని పట్టుకుని చేతిలో ఉన్న బీరు సీసాను లాక్కొని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రవికుమార్ సంఘటనా స్థలికి చేరుకుని గాయపడ్డ దంపతులను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని ఈ సంఘటన యాధృచ్ఛికంగా జరిగిందా లేక పథకం ప్రకారం జరిగిందా అని పలు కోణాల్లో దాడికి గల కారణాలపై విచారిస్తున్నట్లు వెల్లడించారు.

పారిశుధ్య రిక్షాలను వినియోగంలోకి తెస్తాం

అత్తిలి, మే 22 : ప్రజాధనం వృథా.. తుప్పుపట్టి మూలకు చేరిన చెత్త రిక్షాలు శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. పంచాయతీలో ఒక అద్దె ట్రాక్టరు, ఒక సొంత ట్రాక్టరు, 4 గ్రీన్ వెహికల్స్, ప్రభుత్వం మంజూరుచేసిన 14 తడి, పొడి చెత్త సేకరణ రిక్షాలను పారిశుధ్య పనులకు వినియోగిస్తామని పంచాయతీ కార్యదర్శి కె.సుజాత తెలిపారు. రిక్షాలు తుప్పు పట్టకుండా రిపేరు చేయించి వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు.

వీరరాఘవులకు సతీ వియోగం



సీతామహాలక్ష్మి (ఫైల్)

పోడూరు, మే, 22: పెనుమదం దేవ స్థానం మాజీ ఛైర్మెన్, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయుడు దేవరపు వీరరాఘవులు మాష్టారు సతీమణి దేవ రపు వెంకట సత్య సీతామహాలక్ష్మి (82) బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిశారు. ఆమె కొంత కాలంగా అనారో గ్యంతో బాధపడుతున్నారు. ఆమె పార్థివ దేహానికి గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



గాయపడిన కుమార్‌గౌడను పరామర్శిస్తున్న నాగేశ్వరరావు

టీడీపీ కార్యకర్తకు పరామర్శ

భీమవరం రూరల్, మే 22 : ఎన్నికల సందర్భంగా వీరవాసరం మండలం చింతలకోటి గరువు పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిటికెన క్యాదరి కుమార్‌గౌడను బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని చంద్రశేఖర్ పరామర్శించారు. ఎంపీటీసీ కొల్లిపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, వీరవాసరం మండల పార్టీ నాయకులు విద్యుత్తు రాఘవులు, శ్యామలరావులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆకివీడు, మే 22 : అనారోగ్యంతో మరణించిన వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థి శివ బుధవారం పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. గుమ్ములూరుకు చెందిన చిక్కాల వెంకటేశ్వరరావు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి శివకు వెన్నెముకలా నిలిచాడు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి



మొగల్తూరు, మే 22 : ముత్యాపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఐసెట్టి మల్లికార్జున రావు బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. మొగల్తూరుకు చెందిన మల్లికార్జునరావు గతేడాది బండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చారు. బుధవారం తన ఇంట్లో ఉండగా ఉదయం ఆరు గంటల సమయంలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుకున్న ఆయన స్నేహితులు, ముత్యాలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, మండల యూటీఎఫ్ ఉపాధ్యాయులు మల్లికార్జునరావు భౌతికకాయానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

కుల దూషణపై కేసు నమోదు


మొగల్తూరు, మే 22 : కులం పేరుతో దూషించి కొట్టిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎం.వెంకట తెలిపారు. కాళీపట్నం తూర్పు గ్రామానికి చెందిన కమతం రాజేష్‌ను అదే గ్రామానికి చెందిన జగ్గుల సత్యనారాయణ ముంజుకాయలు దింపు తీయమని అడిగాడు. రాజేష్‌కు ఆరోగ్యం సహకరించకపోవడంతో తీయలేనని చెప్పడంతో, కోపోద్రిక్తుడై జగ్గుల సత్యనారాయణ తనను కులం పేరుతో దూషించి కర్రతో కొట్టాడన్నారు. ఈ సంఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నరసాపురం టౌన్, మే 22: ప్రతి రోజు యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని గ్రంథాలయాధికారిణి కుమారి అన్నారు. పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు పొడుపు కథలు, డ్రాయింగ్, కథలు, పుస్తక పఠనం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జి.శ్రీనివాస్, హెచ్ఎం వెంకటేశ్వరావు, సుధీర్‌మోహన్, సూర్యంబాబు పాల్గొన్నారు.

ఆకివీడు : వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఉచితంగా నిర్వహించే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంతి ప్రధానోపాధ్యాయిని కాకర్ల రాజరాజేశ్వరి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో బుధవారం ఆమె విద్యార్థులకు బోధన చేశారు. కిషోర్, నెల్లి సతీష్, పార్వతి ఉన్నారు.

ఇరగవరం: సంఘ సంస్కర్త రాజా రామ్మోహన్‌రాయ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని మహిళా శాఖ గ్రంథాలయాధికారిణి ప్రవీణ అన్నారు. వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక మహిళా గ్రంథాలయంలో రాజా రామ్మోహన్‌రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు

భీమవరం అర్బన్ : స్థానిక జిల్లా ప్రథమ శ్రేణి శాఖగ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం పుస్తక పఠనం, యోగ ఆసనాలలో శిక్షణ ఇచ్చారు. ఈ శిబిరం జూలై ఏడో తేదీ వరకు జరుగుతుందని గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. జె.శ్యామ్, గ్రంథాలయ సిబ్బంది సోమరాజు, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.